విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 255 | మంగళవారం 15-04-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## కారులో చిన్నారుల ఆట

### డోర్ లాక్ పడడంతో ఊపిరాడక మృతి

**చేవెళ్ల,ఏప్రిల్14:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. బంధువుల వివాహానికి వచ్చిన వారి చిన్నారుల మృతి కలకలం రేపింది. గ్రామంలో తీవ్ర విషాదం అలముకుంది. ఆడుకుంటూ వెళ్లిన చిన్నారులు ..కారు డోర్లు లాక్ పడటంతో అందులో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులు ఊపిరాడక మృతి చెందారు. బంధువుల వివాహానికి వచ్చిన అక్కచెల్లెళ్ల పిల్లలు తన్మయశ్రీ (5), అభినయశ్రీ (4).. ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న కారులోకి వెళ్లారు. అయితే, కారు డోర్లు లాక్ పడటం, అది ఇతరులెవరూ గమనించకపోవడంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. చిన్నారులు ఎంతసేపటికీ కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వారి కోసం వెతికారు. చివరకు కారులో అపస్మారక స్థితిలో ఉన్న పిల్లలను గుర్తించి వెంటనే ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు డోర్లు ఎలా లాక్ అయ్యాయి? ఇతర కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## మా కుటుంబం కోరుకుంటే రాజకీయ అరంగ్రేట్రం

### మనసులో మాట బయటపెట్టిన రాబర్ట్ వాద్రా



**న్యూఢిల్లీ,ఏప్రిల్14:** కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా రాజకీయ ప్రవేశం తర్వాత ఇప్పుడు ఆమె భర్త రాబర్ట్ వాద్రా రాజకీయ అరంగేట్రానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కోరితే రాజకీయాల్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. రాజకీయాల్లో ఉండాలని పార్టీ భావిస్తే కుటుంబ ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి అడుగుపెడతానని చెప్పారు. గాంధీ కుటుంబంలో తాను సభ్యుడిని కావడం వల్లే ప్రతిసారి తనను రాజకీయాల్లోకి లాగుతున్నారని వాద్రా ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా తన పేరు ఆ పార్టీలకు గుర్తు వస్తుందన్నారు. తన భార్య ప్రియాంక గాంధీ, బావ రాహుల్ గాంధీ వల్ల రాజకీయాలపై తనకు అవగాహన పెరిగిందన్నారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున సంస్థాగత మార్పులకు సిద్ధమవుతోంది. అహ్మదాబాద్‌లో ఇటీ–వల ముగిసిన సీడబ్ల్యూసీ సమావేశం, ఏఐసీసీ ప్లీనరీలో ఈ మేరకు చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కీలక మార్పులకు కసరత్తు చేస్తోంది.





# ధరణి స్థానంలో భూభారతి

## ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు

- జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
- కొత్త పోర్టల్ ప్రారంభించిన సిఎం రేవంత్
- ధరణి ఓ పీడకల లాంటిదని సిఎం విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్14:** ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాతుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్‌ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గురు..ం
- జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం




జనగామ/కడప,ఏప్రిల్14: తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కోట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితోపాటు– డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు.

## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

### సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్14:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ–, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు– మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్దం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది.

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

## ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష

- దళితులకు అభయహస్తం ఎప్పడిస్తారో చెప్పాలి - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్




**హైదరాబాద్,ఏప్రిల్14:** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్..అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ..కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు–కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

- వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు
- ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్14:** తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్–ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్–ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్–ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయ పడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు.

## అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

- ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు
- పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

గుంటూరు,ఏప్రిల్14(ఆర్‌ఎన్‌ఎ): అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు.

### తహవ్వుర్ హుస్సేన్ రాణాను అప్పగించడం

## మోడీ దౌత్య విజయానికి ప్రతీక

### ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు



**న్యూఢిల్లీ,ఏప్రిల్14:** ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగి ంతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజే స్తుందని షా పేర్కొన్నారు. అయితే రాణా అప్పగింత పక్రియను యూపీఏ హయాంలో ప్రారంభించామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కానీ మోడీ విదే శాంగ విధానంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు సమాధానం చెప్పాలి.

### గత ప్రభుత్వ హయాంలో

## టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

**పశువులకు సరైన దాణా పెట్టలేదు**


**దాణా పేరుతో 78 లక్షలు నొక్కేశారు**

**టిటిడి ఇవో శ్యామల రావు ఆరోపణ**

**తిరుపతి,ఏప్రిల్14:** గత ప్రభుత్వ హయాంలో ... తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారునీ, వ్యాధి సోకిన గోవులను...మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి ... గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండుసార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని ఈవో శ్యామలరావు అన్నారు.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

**• పేరుకే మల్లికార్జున ఖర్గే నాయకత్వం • వ్యవహారాలన్నీ రాహుల్ కనుసన్నల్లోనే**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14:** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జు ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్ కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు. గ్రూపులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

# కుట్రదారులను పట్టుకోవాల్సిందే !



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14:**

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ది చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్దం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఏ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ–రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు– అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ–రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపిన న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్ఐఎ చేసిన కృషి సాహససోపేత మైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివరాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.



# మహేశ్-రాజమౌళి చిత్రంపై భారీ అంచనాలు

### 2027 మార్చి 25న విడుదల అంటూ వార్త చక్కర్లు



తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు – రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు– ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది. అంతే కాదు ప్రస్తుతానికి ఆ డేట్‌నే టార్గెట్‌గా పెట్టుకొని సినిమా పనులు కంప్లీట్ చేస్తున్నారట. ఇక దీనిపై మరింత క్లారిటీ రావడం విషయం పక్కన పెడితే.. ఈ న్యూస్ పై కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంకా సినిమా నుండి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు అప్పుడే విడుదల తేదీనా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఒకవేళ నిజంగానే డేట్ లాక్ చేసినా, జక్కన్న సినిమాలు ఎన్నిసార్లు రిలీజ్ డేట్‌లు మార్చుకుంటాయనేది మనకి తెలియంది కాదని వాపోతున్నారు.

## జాన్వీకి గిఫ్ట్‌గా లగ్జరీ కారు

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు– మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ– ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు– ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు– అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.

## మోహన్ లాల్ సరసన శోభన



ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా విడుదల టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేడు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

## నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా?

### అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుస్రత్

బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు-కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే కలిసి నటించారు.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

మంగళవారం 15 ఏప్రిల్ 2025 పేజీలు 2


## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

**హైదరాబాద్,ఏప్రిల్14:** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు.

## మంత్రుల నిర్ణయమే కీలకం

ఉమ్మడి జిల్లా పరిధి నుంచి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రి వర్గంలో మంత్రులుగా ఉండడంతో వీరి నిర్ణయం, మద్ధతు అధ్యక్ష పదవి ఎంపికలో కీలకం కానున్నది. ఈ ఇద్దరు మంత్రులు ఉత్తర, దక్షిణ ధృవాలుగా ఉంటూ ఎవరి దారి వారిదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. దీంతో ఏకాభిప్రాయం సాధ్యం కాక అధ్యక్షుని ఎంపిక ఆలస్యం అవుతున్నదని ప్రచారం జరగుతున్నది. పదవిని ఆశిస్తున్న వారిలో ఈ ఇద్దరు నేతలు తమకు విధేయులు ఎవరన్న విషయానికే ప్రాధాన్యం ఇస్తుండడంతో ఒకరు సూచించే అభ్యర్థి మరొకరికి నచ్చని పరిస్థితి ఏర్పడింది. ఆశావహులు కూడా రెండు వర్గాలుగా చీలిపోతున్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లా అధ్యక్షుడి ఎంపిక ఆ పార్టీ అధిష్ఠానానికి చిక్కుముడిగా మారింది.

## కాంగ్రెస్‌లో పోటాపోటీ

అధికార కాంగ్రెస్ పార్టీలో జాతీయ నాయకత్వం క్షేత్ర స్థాయిలో పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. పార్టీ జిల్లా అధ్యక్షులే ఇక ముందు అన్ని వ్యవహారాల్లో కీలక పాత్ర వహిస్తారని పేర్కొన్నది. దీంతో జిల్లా అధ్యక్ష పదవికి పోటీ పెరిగింది. అధికార పదవుల్లో ఉన్నవారు సైతం పార్టీ కార్యాలయానికి రావాలని, పార్టీ నాయకత్వంతో సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని అధిష్ఠానం చెప్పడంతో జిల్లా అధ్యక్ష పదవులు ఇప్పుడు ఆ పార్టీలో కీలకమయ్యాయి. ప్రస్తుతం డీసీసీ అధ్యక్షుడిగా మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు. ఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడిని నియమించాలని పార్టీ భావిస్తున్నది. అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్, సుడా చైర్మన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ప్రస్తుత జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు అంజన్‌కుమార్, నగర మాజీ అధ్యక్షుడు ఆకారపు భాస్కర్‌రెడ్డి, హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున రాజేందర్ పోటీ పడుతున్నారు.

# జిల్లా అధ్యక్షులెవరు

- ఎటూ తేల్చని కాంగ్రెస్, బీజేపీ
- తర్జనభర్జన పడుతున్న అధిష్ఠానాలు
- నాయకులు, కార్యకర్తల్లో గందరగోళం



కరీంనగర్ : జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ తమ జిల్లా శాఖ అధ్యక్షులెవరో తేల్చడంలో తర్జనభర్జన పడుతున్నాయి. రోజులు గడిచినా కొద్ది ఈ వ్యవహారం జఠిలమవుతూ ఆ పార్టీల రాష్ట్ర నేతలకు తలనొప్పి కలిగిస్తున్నది. కాంగ్రెస్‌లో ఆశావహుల సంఖ్య పెరిగిపోతుంటే బీజేపీలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అనుచరవర్గంలోనే పోటీ నెలకొంది. దీంతో ఎవరిని ఎంపిక చేయాలో తేల్చుకోలేకపోతున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులెవరవుతున్నారో తెలియక ఆయా పార్టీల శ్రేణుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంటున్నది. జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకం తర్వాత తమకు పార్టీ పదవులు దక్కుతాయనుకుంటున్న వారి ఆశలు రోజురోజుకు నీరుగారిపోతున్నాయి.



# ఇల్లందకుంట జాతర జనసంద్రం....
# వైభోపేతంగా చంద్ర రథోత్సవం

- భక్తుల జయజయ ధ్వానాల మధ్య కదిలిన పెద్ద రథం - రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన భక్తులు
- స్వామివారిని దర్శించుకున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ - పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు
- పెరిగిన ఉష్ణోగ్రతలకు తగ్గిన భక్తులు - దర్శనాలకు ముమ్మరంగా ఏర్పాట్లు
- భక్తులకు ఉచితంగా వైద్యం, త్రాగునీరు ఏర్పాటు - ఒగ్గు డప్పు కళాకారుల విన్యాసాలు





ఇల్లందకుంట, ఏప్రిల్14 :

అపర అయోధ్య ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి 11 నుండి సోమవారం సాయంత్రం 6 వరకు చంద్ర రథోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు...చంద్ర రథం పై ఉత్సవమూర్తులను ఏర్పాటు చేయగా బుధవారం రాత్రి నుండి రాష్ట్ర నలుమూలల భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులకు ఎండ దెబ్బ తగలకుండా విశాలమైన పాండలు ఏర్పాటు చేశారు.. క్యూ లైన్స్ లో ఇబ్బంది తలెత్తకుండా ఎప్పటికప్పుడు వాలేంటర్స్, పోలీస్ సిబ్బంది భక్తులకు సహకరించారు..పెరిగిన ఎండ తీవ్రత కి భయపడి భక్తులు రాత్రి సమయంలో ఎక్కువగా హాజరై మొక్కులు చెల్లించారు.. సుమారు 70వేల మంది భక్తులు హాజరయ్యారు.

మిగతా 2లో...

# ఇల్లందకుంట జాతర జనసంద్రం....

# వైభోపేతంగా చంద్ర రథోత్సవం

- భక్తుల జయజయ ధ్వానాల మధ్య కదిలిన పెద్ద రథం - రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన భక్తులు
- స్వామివారిని దర్శించుకున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ - పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు
- పెరిగిన ఉష్ణోగ్రతలకు తగ్గిన భక్తులు - దర్శనాలకు ముమ్మరంగా ఏర్పాట్లు
- భక్తులకు ఉచితంగా వైద్యం, త్రాగునీరు ఏర్పాటు - ఒగ్గు డప్పు కళాకారుల విన్యాసాలు





**ఇల్లందకుంట, ఏప్రిల్14**

అపర అయోధ్య ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి 11 నుండి సోమవారం సాయంత్రం 6 వరకు చంద్ర రథోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు...చంద్ర రథం పై ఉత్సవమూర్తులను ఏర్పాటు చేయగా బుధవారం రాత్రి నుండి రాష్ట్ర నలుమూలల భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులకు ఎండ దెబ్బ తగలకుండా విశాలమైన పాండలు ఏర్పాటు చేశారు.. క్యూ లైన్స్ లో ఇబ్బంది తలెత్తకుండా ఎప్పటికప్పుడు వాలెంటర్స్, పోలీస్ సిబ్బంది భక్తులకు సహకరించారు..పెరిగిన ఎండ తీవ్రత కి భయపడి భక్తులు రాత్రి సమయంలో ఎక్కువగా హాజరై మొక్కులు చెల్లించారు.. సుమారు 70వేల మంది భక్తులు హాజరయ్యారు.. భక్తులకు ప్రాథమిక చికిత్స నిమిత్తం ఇల్లందకుంట ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ తులసీదాసు వైద్య సిబ్బంది తో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు.. ఆలయకమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, ఆలయనిర్వహక అధికారి సుధాకర్ ఏర్పాటు చేసిన త్రాగునీరు భక్తులకు అందించారు..ఒగ్గు డప్పు కళాకారులకు డప్పు చప్పులతో వివిధ రకాల కళ ప్రదర్శన చేశారు.. అనంతరం సోమవారం సాయంత్రం 5:30 నిమిషాలకు భక్తుల జయ జయ ధ్వనుల మధ్య చంద్ర రథోత్సవం ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదక్షిణ గా భక్తుల జై శ్రీరామ్... రామలక్ష్మణ జానకి... జై బోలో హనుమాన్ కి.. అంటూ నామస్మరణ చేస్తూ రథాన్ని పెద్ద పెద్ద తాడుల సహాయంతో భక్తులు సహస్రాలతో లాగుతూ రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు... ఉత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు...

**ఇల్లందకుంటలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ :**

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం చంద్ర రథోత్సవం దర్శించుకునే భక్తులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసినట్లు బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి తెలిపారు..ఈ సందర్భంగా రమణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ 5వేల మజ్జిగ ప్యాకెట్స్ పంపించగా బిజెపి నాయకులు కార్యకర్తలు దర్శనానికి వచ్చిన భక్తులకు క్యూలైన్ లలో పంపిణీ చేసినట్లు తెలిపారు..

**సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న మల్కాజిగిరి ఎంపీ**



**మాజీ ఈటల రాజేందర్**

శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన చంద్ర రథోత్సవం పై కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామి ని మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దర్శించుకున్నారు.. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో సస్యశ్యామలంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని మొక్కుకున్నట్లు తెలిపారు. వారి వెంట మండల బిజెపి నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు.

**స్వామి వారిని పెద్దపల్లి**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇల్లందకుంట బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం చంద్ర రథోత్సవం పై కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు.. ముందుగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు, మండల కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి శాలువ తో సత్కరించారు.. అపర భద్రాద్రిగా పేరుందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామిని దేవస్థానం కు ఎంతో పురాతన చరిత్ర ఉందని స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బ్రహ్మోత్సవాలను కూడా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ భక్తులకు మంచినీటి సౌకర్యం, వైద్య సౌకర్యం, భక్తులు దర్శించుకునేందుకు క్యూ లైన్ మార్గం చలువ పందిర్లు ఏర్పాట్లు చేయడం పై కమిటీ సభ్యులను అభినందించారు..

**పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు :**

బ్రహ్మోత్సవాలలో రాష్ట్ర నలుమూలల వివిధ జిల్లాల నుండి భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీతారాముల కళ్యాణం నుండి పెద్ద రథోత్సవం వరకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ ఆదేశాల మేరక జమ్మికుంట రూరల్ సి ఐ కిషోర్,ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ పోలీస్ సిబ్బంది తో జాతరలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు...



## యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

**యువజన కాంగ్రెస్ నాయకుడు లింగాల అజయ్**

**కొడిమ్యాల,ఏప్రిల్ 14**



భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకుడు లింగాల అజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి అంగడిబజార్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు ఎల్.అజయ్,కొత్తూరి సతీష్,పర్లపల్లి జలెందర్,నాగార్జున,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు చింపడం అమానుషం

**ధర్మపురి ఏప్రిల్ 14**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ప్రజలకు మండల కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గొల్లపల్లి మండల కేంద్రంలో గత వారం రోజుల నుండి భారతీయ జనతా పార్టీ నాయకుడు కట్ల మహేష్ అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు కొంత మంది కట్ల మహేష్ అనుచరులు సుమారు ఆరు ఫ్లెక్సీలు రాత్రి 7 గంటల సమయంలో ఫ్లెక్సీలు రాళ్ళతో కొట్టి కత్తితో ఫ్లెక్సీలు చింపడం జరిగిందని ఈ దృశ్యాలు ఆలయం వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు కావడం జరిగిందని. ఈ దృశ్యాలను పరిశీలించి పోలీసు స్టేషన్లో లో పిర్యాదు చేయడం జరిగిందని పిర్యాదు చేయడంతో పోలీసులు వారిని పోలీసు స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. వారిని విచారించగా కట్ల మహేష్ ఉద్దేశ పూర్వకంగా చింపమని చెప్పాడు అని వాళ్ళు చెప్పడం జరిగింది అని. విషయం తెలుసుకున్న వెంటనే కట్ల మహేష్ వారితో పోలీసు స్టేషన్ కు రావడం జరిగింది. వచ్చిరాగానే అక్కడ ఉన్న దాదాపు 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో దురుసుగా నానా బూతులు తిడుతూ ఇంటికి వెళ్ళిపోయాడు. వెంటనే అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు కట్ల మహేష్ ఇంటి వద్దకు రండి అనడంతో కాంగ్రెస్ నాయకులు ఇంటి వద్దకు వెళ్ళడం జరిగింది. ఇంటి దగ్గరికి వెళ్లినటువంటి కాంగ్రెస్ నాయకులను బూతులు తిడుతూ ఇంటిలోపలి వెళ్లాడు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమాచారం తెలుసుకొని పోలీస్ వారికి సమాచారం అందించి తను ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా మాట్లాడుదాం అని వెళ్లడంతో ఆలోపే అక్కడ ఉన్నటువంటి ఇసుప రాడ్డుతో తన ఇంటి అద్దాలు తానే ధ్వంసం చేసుకొని రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులను బాదనం చేయడం సరైన పద్ధతి కాదు. మేము చేసే సీసీ రోడ్డు పనులకు,కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పథకం బీజేపీ దే అని తప్పుడు ప్రచారాలు చేస్తూ సీసీ రోడ్లు వేసిన ప్రాంతంలో లో ఫోటోలు దిగి ఇది బీజేపీ రోడ్డే అని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీ నాయకులు ఇలాంటి నీచమైన రాజకీయాలు మానుకొనలని అన్నారు. ప్రజాహితం కొరకు తెలంగాణ ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నవోదయ విశ్వవిద్యాలయం నెరేళ్ల గ్రామం కు తీసుకువస్తే బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ నిజామాబాద్ కు తీసుకెళ్లినప్పుడు ఈ బీజేపీ జగిత్యాల నాయకులు ఎందుకు అడ్డుకోలేదు మీకు చిత్త శుద్ది ఉంటే మండల,జిల్లా బీజేపీ నాయకులు నవోదయ విశ్వవిద్యాలయం ను ధర్మపురి తీసుకువచ్చి సంస్కరవంతమైన రాజకీయం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఏ యమ్ సి చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపటి రాజి రెడ్డి, ఏ యమ్ సి డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,మాజీ తాజా ఎంపీటీసీ లు,సర్పంచులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తొవ్వ

epaper.thovvanews.in
web:thovvanews.in

సోమవారం 14 - 04 - 2025

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 255 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజిలు : 4 వెల : 5/-

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం.

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య.

తొవ్వ,బయ్యారం, ఏప్రిల్ 14.

జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని మన అందరికి ఎంతో ఆదర్శమని,అంబేద్కర్ జయంతి సందర్భంగా వారు బయ్యారం విచ్చేసి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన గడప గడపకు చేర్చాలని ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య నాయకుల సమావేశమును జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఏఐసిసి పిలుపుమేరకు భారతదేశంలో కాంగ్రెస్ సుస్థిర ప్రభుత్వము ఏర్పడేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్ధులుగా నిలబడి పని చేయాలని కోరారు. మహాత్మా గాంధీ,నెహ్రూ తదితరుల ఆశయాలను నెరవేర్చాలని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేందుకు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అనంతరం బాలాజీ పేట గ్రామంలో వేల్పుల శ్రీను అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలననే మనమందరము సురక్షితంగా సుభిక్షంగా ఉన్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,చేరుకుపల్లి నాగమణి నరసయ్య,వెంకటపతి,మండ నాగరాజ్,నిర్మల రెడ్డి,కొండపల్లి లక్ష్మి,చంద్రరెడ్డి,పగడాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు..



## భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కి ముఖ్యమంత్రి ఘన నివాళి



తొవ్వ ,డెస్క్ ,ఏప్రిల్ 14:

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుని విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు దామోదర రాజనర్సింహ , పొన్నం ప్రభాకర్ , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , పలువురు నేతలు పాల్గొని బాబాసాహెబ్ సామాజిక సమానత్వ సందేశాన్ని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 14బీ

రామన్నపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో డాక్టర్. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ శిరీష పృథ్వీరాజ్ మాజీ ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షిని చంద్రశేఖర్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, నాసర్, జెల్లా వెంకటేష్, రామిని రమేష్, కొత్తపల్లి అబ్రహం కుమార్ ఆముద లక్ష్మణ్ మోటే రమేష్, కొమ్ము శేఖర్, బొడ్డు సురేందర్, బొడ్డు శంకర్, మేడి శంకర్, గురుకు శివ, అయ్యాడపు నర్సిరెడ్డి, మహబూబ్ అలీ, గంగాపురం శంకర్, అజార్ వేడి దువ్వ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల లో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు



తొవ్వ,గార్ల ఏప్రిల్ 14బీ డాక్టర్ బీ ఆర్ అంబద్కర్ జయంతి ఉత్సవాలను గార్లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు గంగుల చిన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యువత ప్రజలు ఆయన విగ్రహానికి దండేసి నివాళులర్పించడమే కాకుండా ఆయన వాదాన్ని దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లి సమ సమాజ నిర్మాణానికి అందరూ పాటుపడాలని ఆయన కోరారు. ఈ దేశంలో కుల మత వర్గ విభేదాల సృష్టించిన రాజకీయ పార్టీలను పక్కకు పెట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు ఏకమై రాజ్యాధికారం సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గార్ల బయ్యారం మెడికల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, ఖమ్మం డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ నాగులపాటి శంకర్, గార్ల గ్రామపంచాయతీ సెక్రటరీ కిషన్ నాయక్, గార్ల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ ప్రముఖ న్యాయవాది జంపాల విశ్వ, అన్ని రాజకీయ పార్టీలు, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్,బిజెపి టీజేఎస్ తో పాటు మహిళా సంఘాలు ఐద్వా విద్యార్థిని విద్యార్థులు కార్యనిర్వాక సభ్యులు గిన్నారపు మురళి తారకరామారావు,ఎడ్ల రాజేందర్, దూడప%శీ%గు శ్రీనివాసరావు, పోతుల బుజ్జిబాబు, నాగులపాటి ఇస్తారి, వెశ మల్ల రాజశేఖర్, షేక్ యాకుబ్ పాషా, మారేడు రమేష్, పాలేరు సైదులు, రవీందర్

## బడుగు బలహీన వర్గాల రాజ్య స్థాపన ఓటు హక్కుతోనే సాధ్యం

### ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేత శరత్

### మహనీయుల మండల సమన్వయకర్తల ఆధ్వర్యంలో అంబేద్కర్ స్ఫూర్తి సభ

తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 14

బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచనతో ప్రజలకు అందించినఓటు హక్కును ప్రజాసేవ చేసే బడుగు బలహీన వర్గాల నేతలకు వేసినప్పుడే సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఓయూ విద్యార్థి జాక్ నేత శరత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో మహనీయుల మండల సమన్వయకర్తలఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వజయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చెప్పులు కుట్టిన చేతులే చరిత్రను రాయాలని, అందుకు బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొతీసుకొనిముందుకు వెళ్లాలన్నారు. భవిష్యత్తులో సంపన్న వర్గాల చేతుల్లో బడుగు బలహీన వర్గాలు మరో మారు మోసపోయే ప్రమాదం ఉందన్నారు. జనాభాలో 95% గా ఉన్న అణగారిన వర్గాలు కాకుండా కేవలం రెండు శాతం ఉన్న అగ్రవర్ణాలే రాజ్యమేలుతున్నారన్నారు. అందుకు మనలో మనకు ఐక్యత లేకపోవడమే కాకుండా కొంతమంది వారి స్వార్థం కోసం అగ్రవర్ణాలకు తొత్తులుగా మారడమే అందుకు ప్రధాన కారణమన్నారు. రాబోయే ఎన్నికల్లో అణగారిన వర్గాలన్నీ ఏకమై ప్రజా ప్రతినిధులుగా గెలుపొంది అగ్రకులాల కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. అదేవిధంగా ప్రజాసంఘాల నేతలు మాట్లాడుతూ మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.. అసమానతలు అంటరానితనం లేని సమాజం లక్ష్యంగా రాజ్యాంగాన్ని రచించిన బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా కళాకారులు ఆలపించిన గేయాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సామాజిక కార్యకర్త బొడ్డు వీరస్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ జల్లా వెంకటేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, మహనీయుల మండల సమన్వయకర్తలు యసం రమేష్, హెచ్



## మునిగల వీడు లో ఉద్యోగులకు సన్మానం

తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 14

మండలంలోని మునిగలవీడు గ్రామంలో వివిధ శాఖల ఉద్యోగులు, గ్రామపంచాయతీ సిబ్బంది కి గ్రామంలోని వివిధ పార్టీల నేతలు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సన్మానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నల్లని పాపారావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపల్లి వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా నేత తుప్పతూరి రాజు యాదవ్ లు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ సంక్షేమ పలాల వల్లే ఉద్యోగాలు పొందారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజలకు సేవలు నిస్వార్థంగా అందించాలని కోరారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిల్లో సైతం సేవలందించడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. వారి సేవ నిరతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. అంటరానితనం అసమానతలు లేని సమాజం నిర్మించాలన్న బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సన్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉద్యోగులు తదితరులున్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

యాదాద్రి జిల్లా :వలిగొండబీ తోవ్వ ప్రతినిధిబీ ఏప్రిల్ 14:

వలిగొండ మండల కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వి యుగేందర్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత న్యాయ కోవిదుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బాబాసాహెబ్ అంబేద్కర్ అని,దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. అంబేద్కర్ ముందు చూపుతో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్,అధ్యక్షులు బాలగోని హనుమంతు గౌడ్,సభ్యులు బొడిగె సుదర్శన్ గౌడ్, దేశపాక కృష్ణస్వామి, దంతూరి రవిశంకర్ గౌడ్, వీసం రాజు, తదితరులు పాల్గొన్నారు



## గౌరారంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.

య్యారం,తోవ్వ,ఏప్రిల్ 14.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని బయ్యారం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళితుల అభ్యున్నతి కొరకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని పొందిన 56 కుటుంబాల వారు స్వయం సమృద్ధి సాధించి,ఆర్థిక పురోగతి పొంది నేడు స్వతహాగా 56 కుటుంబాల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృతజ్ఞతా భావంతో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను సోమవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామస్తులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. మేళ తాళాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. విగ్రహావిష్కరణ అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయ సాధనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం వారు కూడా ఇబ్బంది పడకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నిత్యం పయనిస్తూ దళిత కుటుంబాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా గౌరారం గ్రామంలోని 56 కుటుంబాల వారు స్వయం సమృద్ధి సాధించి ఆర్థికంగా పురోగతి పొంది,నేడు అందుకు కృతజ్ఞతగా డాక్టర్.అంబేద్కర్ విగ్రహాన్ని స్వయంగా ఏర్పాటు చేసుకోవడం అనేది గొప్ప విషయం అని అన్నారు. .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్,గంగుల సత్యనారాయణ,దేవి వెంకన్న,వజ్జా భద్రయ్య,ఏనుగుల ఐలయ్య,రేఖ యాకయ్య,బానోత్ శీను,పాటి రేణుక,నెమలి ధనలక్ష్మి,తాటి వెంకన్న,యదనాల మహేశ్వరి,పరుచూరి వెంకటేశ్వర్లు,పూల వీరన్న,బద్దిపూరి వీరన్న,గుర్రం మురళి,కందుకూరి సుధాకర్, నిరుడు రవీందర్, పేరం నరేష్,గంగుల హరిప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



తొవ్వ

సోమవారం 14 - 04 - 2025

PAGE 2

జనరల్ న్యూస్

మహబూబాబాద్



# పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి

## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్







తొవ్వ ,ప్రతినిధి ,ఏప్రిల్ 14:

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్పవ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు, ఆయన రచనల ద్వారాభిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు,విశిష్ట అతిథి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు, గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు, బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు, వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు,అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు,ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్ పాటలు పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు,ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెల్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారు

### అంబేద్కర్ చరిత్రను అధ్యాయనం చేయాలి

## చిర్రబోయిన ప్రభాకర్



తొవ్వ ,ప్రతినిధి ,ఏప్రిల్ 14:

రాజ్యాంగ నిర్మాత డా. బీమ్ రావు అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి పౌరుడు అధ్యాయనం చేయాలని బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఉల్లె పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిర్ర బోయిన ప్రభాకర్ అన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఉల్లెపల్లి లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పేదరిక నిర్మూలన, సామాజిక వివక్ష, అంటరానితనం కేవలం విద్యాభివృద్ధి తోనే సాధ్యమని అంబేద్కర్ బలంగా నమ్మి ఆచరించిన మహనీయుడని పేర్కొన్నారు. నేటితరం యువత మహనీయుల చరిత్రను అధ్యాయనం చేసి స్ఫూర్తి పొందాలని తెలిపారు. ఆయన వెంట డా. రాము, శ్రీనివాస్ రెడ్డీ తదితరులు ఉన్నారు

# అంబేత్కర్ జయంతి సాక్షిగా కులసంఘాల కొట్లాట ....

## ప్రజా ప్రతినిధుల ముందే తన్నుకున్న నాయకులు ....

## జిల్లాలో అన్ని సమస్యలే .... అధికారుల పట్టింపు లేదంటు పిర్యాదు....

## మారాని సంస్కృతి పై మహోన్నత ఉపన్యాసం.....!





తొవ్వ ,మహబూబాబాద్ ,ఏప్రిల్ 14:

బాబాసాహెబ్ బహుజనులు ఐక్యంగా ఉండాలని పిలుపు ఇచ్చి రాజ్యాంగం లో అనేక చట్టాలు తెచ్చిన మహనీయుడు అంబేత్కర్ జయంతి వేడుకల్లోసాక్షాత్ రాష్ట్ర ప్రభుత్వ విప్ , మహబూబాబాద్ స్థానిక శాసన సభ్యులు మురళి నాయక్ ఎదుట కులసంఘాలు కొట్లాటకు దిగాయి వివరాల్లోకి వెళితే అంబేత్కర్ సంఘం నాయకులకు ముఖ్య వేదిక పక్కన కుర్చీలు వేయాగ ఎస్టీ గిరిజన సంఘం నాయకులు ప్రోటోకాల్ పాటించకుండా ప్రజా ప్రతినిధుల పక్కన కుర్చీలు వేసుకొని కూర్చోవడానికి ప్రయతించగా నాయకుల మధ్య వాగ్వివాదాం మొదలింది చిలికి చిలికి గాలివాన గా మరి ప్రజాప్రతినిధుల ముందే కుర్చీలతో కొట్టుకునే స్థాయికి వెళ్ళింది ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్ ఇరువర్గాలను శాంతిప జెసి సభను ప్రారంభించారు తొలుత మాట్లాడిన ఎమ్మెల్యే మురళి నాయక్ ఈ వివాదం పై ఒకింత అసహనం వ్యకతం చేస్తూ ఇరు సంఘాల నాయకులను మందలించారు భారత జాతి మహోన్నత వ్యక్తి జయంతికి మనం ఇచ్చే గౌరవం ఇదా అంటూ బాధపడ్డారు . అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేశ దశ దిశలు మర్చి సామాన్య గిరిజనులు నేడు ప్రజా ప్రతినిధులుగా వున్నారంటే ఆ మహనీయుని త్యాగం ఎంతైనా ఉందని , ఓటు అనే వజ్రాయుధం తో దేశ చరిత్ర గతిని మార్చడాన్ని అన్నారు , ఆమహనీయనుని ఆశయ సాధనకు రతి ఒక్కరు పూనుకోవాలన్నారు .

**జిల్లా లో అన్ని సమస్యలే .... అధికారులు కనీసం పట్టించుకోవడం లేదంటూ నిరసన ...**

జిల్లాలో అన్ని సమస్యలే అన్ని ఒక అధికారి కూడా సరిగా పనిచేయడం లేదని బాబాసాహెబ్ చెప్పిన విద్య వైద్యం పై అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వుంటున్నారని జిల్లా లో సంక్షేమ శాఖ అధికారులు పట్టించుకొవడం లేదని విప్ కి పిర్యాదు చేశారు దీనిపై స్పందించి ప్రత్యక శ్రద్ధ తీసుకొని జిల్లా అధికారుల పని తీరుపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పలు ప్రజా సాంఘల నాయకులు పాల్గొన్నారు

## బాషిపంగు వెంకన్న కు నవీన్ రావు పరామర్శ



తొవ్వ, డోర్నకల్ ప్రతినిధి, ఏప్రిల్ 14బీ

మున్సిపల్ కేంద్రానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు భాషిపంగు వెంకన్న ఇటీవల అనారోగ్యానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం ఆయన్ను జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మెన్ గుడి పూడి నవీన్ రావు పరామర్శించి అనారోగ్యానికి కలిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ ఎడెల్లి పరుశు రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా డాక్టర్ బిఆర్ అం:బేత్కర్ జయంతి వేడుకలు

తొవ్వ ,పాలకుర్తి ,ఏప్రిల్ 14బీ

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులూ మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాతఅని అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అని ఆ మహనీయుడిని స్మృతిస్తూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం మన అదృష్టం అన్నారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, తొర్రూరు మండల నాయకులూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు .

తొవ్వ

సోమవారం 14 - 04 - 2025

Page 3

జిల్లా వార్తలు

మహబూబాబాద్

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.....

## పలు గ్రామాలలో సన్నాహక సమావేశం.......



తొవ్వ ప్రతినిధి: ఖానాపురం,14: నర్సంపేట మాజీ మాజీ శాసనసభ్యులు సూచన మేరకు బిఆర్ఎస్ రజతోత్సవ సభ విధమైన పలు గ్రామాల్లో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. రంగాపురం, కొత్తూరు, రాగం పేట, మంగళ వారి పేట గ్రామాలలో పార్టీ నిర్వహించే ర రజతోత్సవ సభతో అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. అవినీతిలో కాంగ్రెస్ నాయకులు బ్రాండ్ అంబాసిడర్ గా తయారయ్యారని వారన్నారు. రాష్ట్రంలో ప్రత్యక్ష పార్టీ బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే సభ కోసం యావత్ భారతదేశం మొత్తం ఎదురుచూస్తుందని అన్నారు. 16 నెలలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గపు రాక్షస పాలన నడిపిస్తున్న అన్నారు. కనీసం పంటలకు నీళ్లు అందించలేని చేతకానితనంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండడం మన సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కలపల్లి బాబురావు, బూసబోయిన రాజు, బుస అశోక్, కొండ శ్రీను, మద్ది కాయల శ్రీనివాస్, గుడిశాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మంగారితండా దుర్గమ్మ గుడి నిర్మాణానికి దాతల విరాళాలు

తొవ్వ,కేసముద్రం, ఏప్రిల్ 14:కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రం బ్రహ్మంగారితండా దుర్గమ్మ గుడి నిర్మాణానికి దాతల భూరి విరాళాలు విరివిగా అందజేసినట్లు దుర్గమ్మ గుడి నిర్మాణ కమిటీ పేర్కొన్నారు. ఈనేపథ్యంలో సోమవారం బ్రహ్మంగారితండాలో నిర్మాణం జరుగుతున్న దుర్గమ్మ గుడిని దాతలు, నిర్మాణ కమిటీ సందర్శించారు. నిర్మాణం అవుతున్న గుడి ప్రాంగణం బయట అంతకు ముందు చిన్న గుడిలో ఉన్న అమ్మవారికీ దాతలు, నిర్మాణ కమిటీ భాద్యలు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడంజరిగింది. ఈసందర్భంగా భారీ విరాళం అందజేసిన ధాతలు (2 లక్షల16 రూపాయలవిలువైన.. అమ్మవారి విగ్రహం, గుడిలోకి గంటలు కలషం, పూజ సామాగ్రి )మాజీ ఆత్మ చైర్మన్ పోలేపల్లి నెహ్రూ రెడ్డి, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయకులు, ఆలయ నిర్మాణం కోసం గ్రానైట్ ను అందజేసిన ధాత సమ్మి గౌడ్ ఫండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మైక్ సేట్ ధాత గుగులోత్ వీరునాయక్, దుర్గమ్మ ఆలయనిర్మాణం కోసం భూమి దానం చేసిన ధాతలు భానోత్ విజయ, కుమారులు రామోజీ దంపతులు, రాజేష్ లను నిర్మాణ కమిటీ ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యలు పాల్గొన్నారు.



# బాబాసాహెబ్ అందరివాడు....

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు .....

## విగ్రావిష్కరణ చేసిన మాజీ మంత్రి దయాకర్ రావు

తొవ్వ ,పాలకుర్తి ,ఏప్రిల్ 15:

బాబాసాహెబ్ అందరివాడని అయన జీవితం బడుగు బలహీన వర్గాలకు అంకితం అని భారత రాజ్యాంగ లేకపోతే ఓటు హక్కు ఉండేది కాదని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కావాలని పోరాడిన మహనీయుడు అని' మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు. సోమవారం డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని దళిత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రావిష్కరణ చేశారు . తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు . డాక్టర్ సాబ్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తులకు పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారుఅణగారిన వర్గాలకి ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు.దళితులందరూ డాక్టర్ బాబాసాహెబ్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## హక్కుల ప్రధాత అంబేద్కర్ కు అభివందనం

### ఎస్సై చిర్ర. రమేష్ బాబు

### ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి.





తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 14

సమ సమాజమే లక్ష్యంగా నిమ్న కులాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన హక్కుల శ్రామికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. సోమవారం రాజ్యాంగ రచన కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ప్రజా సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు అంబేద్కర్ స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. నిమ్న జాతిలో పుట్టి భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రపంచ దేశాలకు చాటిన మహెూన్నత శిఖరం బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు గుండెపాక ఉప్పలయ్య, హెచ్ వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, జల్లా వెంకటేష్, పెరుమాండ్ల తిలక్, బాబు గౌడ్, యసం రమేష్, దాసరి ప్రకాష్, గుగులోతు బాలాజీ నాయక్, కుమ్మరి కుంట్ల మౌనేందర్, కారం ప్రశాంత్, తూల వెంకన్న, గుగులోతు మదన్ లాల్, ఎండి రెహమాన్, వరిపల్లి పూర్ణచందర్, మద్ది రాజేష్, తో పాటు నేతలు తదితరులున్నారు.

# హక్కుల ప్రధాత అంబేద్కర్ కు అభివందనం ....

ఎస్సై చిర్ర. రమేష్ బాబు.....


ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి......

తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 14

సమ సమాజమే లక్ష్యంగా నిమ్న కులాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన హక్కుల శ్రామికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. సోమవారం రాజ్యాంగ రచన కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ప్రజా సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు అంబేద్కర్ స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. నిమ్న జాతిలో పుట్టి భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రపంచ దేశాలకు చాటిన మహెూన్నత శిఖరం బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు గుండెపాక ఉప్పలయ్య, హెచ్ వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, జల్లా వెంకటేష్, పెరుమాండ్ల తిలక్, బాబు గౌడ్, యసం రమేష్, దాసరి ప్రకాష్, గుగులోతు బాలాజీ నాయక్, కుమ్మరి కుంట్ల మౌనేందర్, కారం ప్రశాంత్, తూల వెంకన్న, గుగులోతు మదన్ లాల్, ఎండి రెహమాన్, వరిపల్లి పూర్ణచందర్, మద్ది రాజేష్, తో పాటు నేతలు తదితరులున్నారు.







# సామాజిక విప్లవ కారుడు అంబేద్కర్ ఎస్సై యుగేందర్ గౌడ్



యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 14
సమాజంలో కులవ్యవక్షత అసమానతలు, అంటరానితనం,దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన సామాజిక విప్లవకారుడు అంబేద్కర్ అని ఆయన ఆశయ మార్గంలో కృషి చేద్దామని ఎస్సై యుగంధర్ గౌడ్,డాక్టర్ జ్యోతి,సిపిఎం మండల కార్యదర్శి, సిర్పంగి స్వామి,సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య లు పిలుపునిచ్చారు సోమవారం సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం మహనీయుల ఉత్సవాల సభను నిర్వహించారు ఈ సభకు సాయిని యాదగిరి,దుబ్బ దానయ్య సలబద్రి మహేందర్ లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుహాజరైన వారు మాట్లాడుతూ అంబేద్కర్ జ్యోతిబాపూలే జగ్జీవన్ రామ్ లు అట్టడుగు వర్గాల నుండి అనేక అసమానతలు ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు హక్కులు అవకాశాల్ని కల్పించిన గొప్ప మహనీయులని వారి ఆశయ మార్గంలో ముందుకు సాగాలని వారిచ్చిన స్ఫూర్తితో రాజ్యాంగం మరియు హక్కులు అవకాశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ముఖ్యంగా యువకులపై ఎక్కువగా ఉందని పిలుపునిచ్చారు మహనీయులు సమాజం మారాలంటే విద్యనే ఆయుధంగా మలుచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారని నేడు యువతి యువకులు చెడు వ్యసనాలకు దురాలవాట్లకు లోనై విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యార్థులను,యువకులను చెడు వ్యసనాలకు లోను కాకుండా విద్యను ప్రత్యేకంగా అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాపోలు పవన్ కుమార్, శీలం స్వామి, దుబ్బ రామచందర్,దుబ్బ లింగం,ఎల్లంకి మహేష్,నాన చర్ల రమేష్,సలిగంజి బిక్షపతి,పోలేపాక శంకర్, పోలపాక మత్స్యగిరి,మస్కు నరసింహ,కందుల అంజయ్య,ఎర్ర మహేష్,ఏడవెల్లి అనిల్,సుద్దాల సాయికుమార్,సూరారం మధు,జనగాం బాను,బోడిగే లింగస్వామి, బిక్షపతి గౌడ్,పాలకూర్ల మల్లేశం గౌడ్,కలిమేర నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు.....

## భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి......



తొవ్వ ప్రతినిది ఏప్రిల్ 09:
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను గౌరవించింది నరేంద్ర మోడీ ప్రభుత్వం. వారి జీవితానికి సంబంధించిన ఐదు ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం పంచ తీర్థాలుగా ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ఆశలను, సహకారం చేయడానికి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని భారతదేశంలో అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టడం జరిగిందని గుర్తుచేయడం జరిగింది. అంబేద్కర్ ఆలోచన విధానాలను, పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దేశవ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారావు, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తణుగుల అంబేద్కర్,ఖానాపూర్ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్, మాజీ మండల అధ్యక్షుడు ఆబోత్ రాజు యాదవ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, పొదిల రామచందర్, సీనియర్ నాయకులు ఠాగూర్ రవీందర్ సింగ్, శీలం సత్యనారాయణ, కునమల్ల పృథ్వీరాజ్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కేశపాక బాబు, బీజేవైఎం జిల్లా నాయకులు కుంకిసవిగ్నేష్, జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత, మార్త సుందరాణి, నర్సంపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి, మండల నాయకులు, యువ మోర్చానాయకులు, వివిధ మోర్చ

## ముత్యాలమ్మ జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చర్యలు

తొవ్వ ప్రతినిధి (ప్రశాంత్),అల్లూరి జిల్లా,చింతపల్లి ఏప్రిల్ 14 :
చింతపల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీ శ్రీ ముత్యాలమ్మ జాతర సందర్భంగా ట్రాఫిక్ సౌకర్యం కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ నవ జ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు, చింతపల్లి సీఐ వినోద్ కుమార్ పర్యవేక్షణలో ఎస్సై రమణ జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు చింతపల్లి గ్రామంలో ముత్యాలమ్మ జాతర జరగనుంది. ఈ సందర్భంగా ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయ యాజమాన్యాలు, వ్యాపారస్తులు తమ వస్తువులు లేదా ఇతర సామాగ్రిని రోడ్డుపై పెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, ట్రాఫిక్‌కు అడ్డంకి కలిగించడంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు శాఖ స్పష్టం చేసింది. ప్రజల భద్రత, రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి



# రాజ్యాంగ హక్కులను రక్షించుకోవాలంటూ అంబేద్కర్ జయంతి సందర్భంగా గిరిజన సంఘాల ర్యాలీ

తొవ్వ ప్రతినిధి, అల్లూరి జిల్లా, చింతపల్లి (ప్రశాంత్ ) ఏప్రిల్ 14 : అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, దళిత సంఘాల ఆధ్వర్యంలో చింతపల్లిలో అంబేద్కర్ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ జరిగిన ఈ ర్యాలీలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కొన్ని ప్రభుత్వాలు హేళన చేస్తున్నాయి. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనులపై చట్టాలు అమలు కావడం లేదు. గిరిజన ఎమ్మెల్యేల సలహా మండలి సిఫార్సు చేయకుండానే రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడం చట్ట విరుద్ధం" అని అన్నారు. ఆయన మాట్లాడుతూ, "బోయ వాల్మీకి, బెంతు ఒరియా వంటి వర్గాలను అసెంబ్లీ తీర్మానం ద్వారా



ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కేంద్రానికి సిఫార్సు చేయడం రాజ్యాంగ విరుద్ధ చర్య" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గిరిజనుల పట్ల న్యాయం చేయాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో, ప్రత్యేక డీఎస్సీతో గిరిజన నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలన్నారు. "1/70 చట్ట ఉల్లంఘన, జీవో నెంబర్ 3 అమలు, గిరి గ్రామాలలో లక్ష మందికిపైగా ఉన్న నిరుద్యోగ గిరిజనుల అంశాల్లో ప్రభుత్వం స్పందించాలి" అని డిమాండ్ చేశారు.

## రాజ్యాంగ నిర్మాతకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘన నివాళి అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి విద్యార్థి కృషి చేయాలి

**ప్రిన్సిపాల్ విజయభారతి**

అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి. (ప్రశాంత్ ) ఏప్రిల్ 14 : చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. విజయభారతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "డా. అంబేద్కర్ జీవిత ఆశయాలు, లక్ష్యాలు దేశ సేవకు అంకితంగా ఉండేవి. ఆయన భారత రాజ్యాంగ రచనలో చూపిన అసాధారణ విజ్ఞానం, సామాజిక న్యాయాన్ని సాధించాలనే తపన ప్రతి భారతీయుడికి ఆదర్శం," అని పేర్కొన్నారు. "దళితులు, అణగారిన వర్గాలకు ఆయన ఆత్మగౌరవంతో కూడిన జీవితాన్ని అందించేందుకు చేసిన కృషి అపారమైనది," అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు జి. జగదీష్ బాబు మాట్లాడుతూ, "అంబేద్కర్ సేవలు సమానత్వం, స్వేచ్ఛ మరియు న్యాయం వంటి మూల్యాలపై ఆధారపడి ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థకు మార్గదర్శకంగా నిలిచాయి. ఆయన ఒక దార్శనికుడు, ఆలోచనాపరుడు మరియు భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశానికి అప్రతిమమైన సేవలు అందించారు" అని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్. సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 వరకు

తోవ్వ ప్రతినిధి యాదాద్రి జిల్లా: రామన్నపేట,ఏప్రిల్ 14:
1944 ఏప్రిల్ 14 వ తేదీన ముంబై విక్టోరియా డాగ్ యాడ్ లో నౌకకు అగ్నిప్రమాదం సంభవించి, విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారక అర్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక గల వారోత్సవాలు నిర్వహించబడుచున్నాయి. కర్తవ్యం నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించడం వారి ఆత్మ శాంతి ప్రార్థించడం, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయడం ఉద్దేశం, సోమవారం ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఫైర్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారి బి మధుసూదన్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఓ డి రామ్ నర్సయ్య ,ఆర్ బిక్కు ,మిర్జా షఫీ బెగ్, ఏం పాండు ,జె వెంకటేశం, గిరిజన రెడ్డి ,కృష్ణ, కోటా రవి ,ఇంద్రయ్య, మధు తదితరులు పాల్గొన్నారు



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322. gmail.Thovvanews@gmail.com
Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.
FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వను సృష్టి
సోమవారం 14 - 04 - 2025
Page 5
జనరల్ న్యూస్

# ఎమ్మెల్యే నివాసం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తొవ్వ డెస్క్ , ఏప్రిల్ 14:

పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి , కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి , ఝాన్సీ రాజేందర్ రెడ్డి , సోమవారం హైదరాబాద్ లోని తన నివాసం లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ



సమాజ పరిరక్షణకు తన జీవితాన్నే అంకితం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని అయన జయంతిని నివాళులు అర్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు .సామాజిక సమానత్వం, న్యాయం, విద్యా అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన ప్రవేశపెట్టిన సిద్ధాంతాలు నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయని . పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆయన కలల భారతదేశంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం అని పేర్కొన్నారు..అదే విధంగా, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహానేతలను గుర్తు చేసుకోవడం ఒకవైపు, వారి ఆలోచనలను ప్రాజెక్టులుగా మార్చి ప్రజలకు మేలు చేసే విధంగా అమలు చేయడం మరోవైపు అవసరం. డా. అంబేద్కర్ గారి జీవితం ప్రతి నాయకుడికి మార్గదర్శకంగా ఉండాలి అని తెలిపారు

# ఎస్టీ వర్గీకరణ సభ బ్యానర్ అవిష్కరణ.

## -మండల అధ్యక్షులు అలెం కృష్ణ.

తోవ్వ,బయ్యారం,ఏప్రిల్ 14.

ఈ నెల 17 న ఇల్లందులో జరిగే ఎస్టీ వర్గీకరణ భారీ బహిరంగ సభకు సంబందించిన సోమవారం బయ్యారం మండల కేంద్రంలో బ్యానర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఇల్లందులో జరుగు ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసీ లకు అలెం కృష్ణ విజ్ఞప్తి చేశారు.ఎస్సీ వర్గీకరణ లాగానే ఎస్టీ వర్గీకరణ చేసి,ఏబిసిడి వర్గీకరణ చేసినట్లయితే 33,32 తెగలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ



సభకు ముఖ్య అతిథులుగా మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూర్య సీతక్క,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతున్నరనీ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని బయ్యారం మండల తుడుందెబ్బ అధ్యక్షులు ఆలేం కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి సీమల రాజు ఆదివాసీలను కోరారు

# అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన..

తోవ్వ,బయ్యారం,ఏప్రిల్ 14.



అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని బిజెపి బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బయ్యారం బస్టాండ్ సెంటర్,ఎస్సి కాలనిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం

ఆయన మాట్లాడుతు దేశంలో ఆర్థిక అసమానతలు పోయి సమానత్వం సిద్ధించాలని,ఇందులో భాగంగానే స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తయ్యే నాటికి..అంటే 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని,దేశంలో అంబేద్కర్ లక్ష్యాలు, ఆకాంక్ష నెరవేరాలని,అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ గుండెల్లో నింపుకోవాలని తుమ్మల శ్రీను అన్నారు.ఇక అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నా

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్



తొవ్వ, నర్సింహులపేట,ఏప్రిల్14బీ

హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలం చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మొదటగా అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈనెల 27వ తేదీన జరగబోయే బిర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అంతులేని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్,మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్,మండల ప్రధాన కార్యదర్శి కుంభం సుధీర్ రెడ్డి,సీనియర్ నాయకులు నెలకుర్తి సత్తిరెడ్డి,నెలకుర్తి నరసింహారెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

తొవ్వ, నర్సింహులపేట, ఏప్రిల్. 14:



మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకట్రాం నర్సయ్య ఆధ్వర్యంలో బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు,ఈ ఉత్సహలకు ముఖ్య అతిథులుగా ఎంపీడీవో కిన్నెర యాకయ్య, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ పాల్గొన్నారు. అధ్యక్షులు వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన బాల్యం నుండే ఎన్నో అవమానాలు చీదరింపులు ఎదుర్కొని ఈ దేశంలో భావితరాలనిమ్న జాతుల వారు నాలాగా అవమానాలు ఎదుర్కోకూడదని పట్టుదలతో గొప్ప గొప్ప చదువులు విదేశాలలో చదివి భారతదేశంలోనే ఎవరు పొందలేనని 18 డిగ్రీలు పొందిన మహనీయుడని, అతని ప్రజ్ఞ పాటవాలతో ప్రపంచంలోనే దృఢమైనటువంటి భారత రాజ్యాంగాన్ని రచించినటువంటి గొప్ప మేధావి, కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యలు వచ్చినా కూడా లెక్కచేయకుండా కుటుంబాన్ని సర్వస్వం కోల్పోయిన భారతదేశంలోని బహుజనుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి అని, బహుజనుల హక్కులను సాధించి పెట్టడంలో తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా గొప్ప రాజ్యాంగం రాసిన బహుముఖ ప్రజ్ఞాశాలని, గొప్ప ఆర్థికవేత్తని, గొప్ప న్యాయవాదని, అతను రచించిన రాజ్యాంగం ద్వారానే దేశంలోని ప్రజలు స్వేచ్ఛ సమానత్వం పొందుతున్నారని అతని సేవలు చిరస్మరణీయమని కొనియాడారు, ఎంపీడీవో కిన్నెర యాకయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఐక్యరాజ్యసమితి ప్రపంచ నాలెడ్జి దినంగా ప్రకటించిన విషయం మనందరికీ తెలిసిన విషయమే, ఈరోజు భారతదేశంలో ఉన్నటువంటి బహుజనులందరూ పొందుతున్నటువంటి విద్యా ఉద్యోగ రాజకీయ పదవులు అతను కల్పించినటువంటి రిజర్వేషన్ల ద్వారానే పొందుతున్నామని, స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక హక్కుల ద్వారా పొందుతున్నామని ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం రచించిన గొప్ప మేధావి అని తెలిపారు, ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఈనాడు బడుగు బలహీన వర్గాలు పొందుతున్నటువంటి విద్యా ఉద్యోగ అవకాశాలు అతని కల్పించిన రిజర్వేషన్ల ద్వారానే మనమందరం పొందుతున్నామని, బహుజనులు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రాణించిన వారు అంబేద్కర్ ఆశయాలైనటువంటి పే బ్యాక్ సొసైటీ అనే నినాదం ఆచరించాలని తెలియజేశారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ, నేడు భారతదేశంలో పొందుతున్నటువంటి రాజకీయ పదవులు ఎమ్మెల్యే, మంత్రి,సర్పంచ్, మొదలగు పదవులు అతని కల్పించిన అటువంటి రిజర్వేషన్ల ద్వారానే వాటి ఫలితాలను అనుభవిస్తున్నామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కార్యదర్శి గుండాల బిక్షం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, పొన్నం శ్రీకాంత్, కాశ యాకయ్య, దోమల యాదగిరి, చల్ల మధు, ఎర్ర నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కదుదుల రామకృష్ణ, ఎండి మున్వర్, పెద్దమాముల యాకయ్య, ఎర్ర రవి, వెలుగు సిసి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు...



తొవ్వ ,ప్రతినిధి ఏప్రిల్ 14:

భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ భాస్కర్, ఆర్.ఎస్.ఐ రాధా బాబు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం...

### అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకల్లో జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ

తొవ్వ ,డెస్క్ .ఏప్రిల్ 14:

రాజ్యాంగ స్ఫూర్తికి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం విఘాతం కలిసాగిస్తుందని రాజ్యాంగం ప్రతి పౌరుని జన్మ హక్కు అని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిది అని వక్ఫ్ బోర్డు పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. సోమవారం రాజ్యాంగ ప్రదాత డాక్టర్ భీం రావ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ అధ్యక్షతణ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన నూతన వక్ఫ్ బోర్డు చట్టము ముస్లింల ప్రాథమిక హక్కులకు , రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా ఉన్నదని అన్నారు. ముస్లిం సమాజం అభ్యున్నతికై నేటి వరకు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు పరచని కేంద్ర ప్రభుత్వం వక్స్ బోర్డ్ ను పటిష్టం చేస్తామన్న పేరుతో వాటి ఆస్తులను చట్టం మాటున లాక్కొని కార్పోరేట్ సంస్థలకు అప్పగించేటటువంటి కుట్రను చేస్తున్నదని ఆరోపించినారు. నూతన వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా ఉండుటకు రాష్ట్ర ప్రభుత్వము కూడా ఒక ప్రకటన చేస్తుందని తెలంగాణ ముస్లిం సమాజం ఆశిస్తున్నదని అన్నారు. రాజ్యాంగం భారతీయ పౌరులుగా ముస్లింలకు కూడా మత స్వేచ్ఛ ను కలిగిస్తూ కొన్ని హక్కులను ప్రసాదించినదని, కానీ వాటిని కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ చట్టాలను తీసుకుని వస్తున్నదని దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. నేడు ముస్లింలను టార్గెట్ చేసిన కేంద్ర ప్రభుత్వము భవిష్యత్తులో ఉత్తర మైనార్టీలను ఒక్కొక్కరిగా టార్గెట్ చేస్తూ విచ్ఛిన్నం చేసి వారిని అచేతనంగా మార్చేటటువంటి ప్రక్రియను కొనసాగిస్తున్నదని తెలిపారు .మతోన్మాద రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం రాజ్యాంగాన్ని కూడా మార్చే ప్రయత్నాలు భవిష్యత్తులో చేస్తారని కావున ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండవలసినటువంటి సమయమీదని తెలిపినారు. ఈ బిల్లును వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు మౌనాన్ని వీడి ప్రజాక్షేత్రంలోకొచ్చి ప్రజలను చైతన్య పరచవలసినటువంటి ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు . ఈ బిల్లు రద్దుకై చేసే పోరాటంలో ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో వినతిపత్రం కూడ ఇయ్యడం జరిగినది, మహమ్మద్ ఫరీద్ , ఖలీల్ వాహెద్, ఎం .ఏ. సత్తార్,ఇబ్రహీం, మహబూబ్ పాషా,నాసర్,అసద్ అలీ ఖాన్, ఎంఏ రహీం, ఇస్మాయిల్, యూసుబ్, సుభాని, జావీద్, ఇన్న, రియాజ్, జాకీర్, జమీర్, ఆమెర్ ఖాన్, రబ్బానీ, పాషి, బాబు తదితరులు పాల్గొన్నారు.